క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని పార్టీ మండల సీనియర్ నాయకుడు షాదుల్లా అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, డాక్టర్ లింబాద్రి, హరీశ్, గంగి భూపతి, శంకర్‌గౌడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న వారిని తొలగించాలి



తెయూ(డిచ్‌పల్లి): అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న తెయూ స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిషన్, ఫిజికల్ డైరెక్టర్ బీఆర్ నేత లను విధుల నుంచి తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెయూ వీసీ టి యాదగిరి రావును కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్, దేవిక, బిందు, హుస్సేన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ముఖాముఖిని జయప్రదం చేయండి

డిచ్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ రైతు అధ్యయన కమిటీ చైర్మన్, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌లో నిర్వహించే రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల సీనియర్ నాయకుడు శక్కరికొండ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంజన్‌రెడ్డి కమిటీ అధ్యయనం చేస్తుందన్నారు. రైతులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నివేదిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు రిపబ్లిక్ డే వేడుకల్లో బహుమతులు అందజేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి పేర్కొన్నారు.

యూనిఫామ్‌ల పంపిణీ



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు వైట్ యూనిఫామ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. రిపబ్లిక్ డే వేడుకల్లో వైట్ యూనిఫాం కొనుక్కోలేని పేద విద్యార్థులకు దాతలు బొడ్డు ధరణి, కుందారపు అంజన్ ప్రసాద్ దంపతులు అందజేశారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి అమర్‌నాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నిజామాబాద్ రూరల్: సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటేనే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకుంటామని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ నక్షత్రం సత్యనారాయణ స్వామి అన్నారు. శుక్రవారం సారంగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు జీవన కలల నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. చదువుతో సమాజంలో గౌరవం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కె లలిత, ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, డి గోపాల్, మహమ్మద్ జావిద్, సీహెచ్ విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, ఎస్ గంగాధర్, రంగు కృష్ణంరాజు, శ్రీలత, సుజాత అనిత, లలిత, స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన సభలు

- ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ లబ్ధిదారులను ప్రకటించిన అధికారులు
- పలుచోట్ల జాబితాలో పేర్లు లేకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి
- దరఖాస్తులకు చివరి తేదీ లేదన్న అధికారులు



గాజుల్‌పేట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



జిల్లా కేంద్రంలోని 2వ డివిజన్ వార్డు సభలో మాట్లాడుతున్న అధికారులు

నిజామాబాద్ సిటీ/ మోపాల్/ సిరికొండ/ ధర్పల్లి/ డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన వార్డు, గ్రామ సభలు శుక్రవారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజవర్గాల్లో ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలుచేయనున్న నాలుగు సంక్షేమ పథకాల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయ గుప్తా అన్నారు. 28వ డివిజన్ గాజుల్‌పేటలో నిర్వహించిన వార్డు సభలో కమిషనర్ దిలీప్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ అర్బన్‌కు అదనంగా మరో 3,500 కేటాయించాలన్నారు. బోగస్ దరఖాస్తుదారులను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలను, అనర్హులను కమిటీలో చేర్చడంపై మండిపడ్డారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలోని 1, 2, 3, 4, 5, 9, 15, 28, 30, 40, 58, 59 డివిజన్‌లలో అధికారులు వార్డు సభలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. 2, 28 డివిజన్లలో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. దరఖాస్తుదారుల అనుమానాలను నివృత్తి చేశారు. జాబితాలో పేర్లు లేనివార్లు ఆందోళన చెందొద్దని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం సిద్ధం చేసిన జాబితాలో అనర్హులున్నారంటూ పలు డివిజన్లలో ఫిర్యాదులు వచ్చాయి. అధికార పార్టీకి చెందిన నాయకుల బంధువులు, మాజీ కార్పొరేటర్ల అనుచరుల పేర్లు ఉన్నాయని ఆందోళన చేశారు. 43 డివిజన్‌లో మాజీ కార్పొరేటర్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి భార్య విశాలిని రెడ్డి ఉండటంపై స్థానిక కార్పొరేటర్ స్రవంతిరెడ్డి అభ్యంతరం తెలిపారు. సభల్లో రేషన్ కార్డుల కోసం 7009 మంది, ఇందిరమ్మ ఇళ్ల కోసం 1342 మంది దరఖాస్తు చేసుకున్నట్లు కమిషనర్ దిలీప్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు చివరి గడువు అంటూ లేదని, ముందుగా మాత్రం కొంతమందిని ఎంపి చేశామని కమిషనర్ తెలిపారు. జాబితాలో లేనివారు మళ్లీ దరఖాస్తుచేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బల్దియా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ముదక్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి హాజరయ్యారు. కులాస్‌పూర్, న్యాల్‌కల్, నర్సింగ్‌పల్లి, కులాస్‌పూర్ తండాల్లో గ్రామసభలు నిర్వహించారు. నర్సింగ్‌పల్లి, కులాస్‌పూర్, కులాస్‌పూర్ తండాల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు వచ్చాయని, అర్హులకు రాలేదని మండిపడ్డారు. వారిని అధికారులు సముదాయించి, వారి నుంచి ప్రత్యేక కౌంటర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. సిరికొండ మండలంలోని కొండూర్, నర్సింగ్‌పల్లి, జంగిలోడి తాండ, పాకాల, సర్పంచ్ తండా, గోప్య తండా, తాళ్లరామడుగు, గడ్డమీది తండాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ధర్పల్లి మండలంలోని సీతాయిపేట్, గుడితండా, మద్దూల్ తండా, మోహిన్‌సాబ్ తండాలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. పలు గ్రామసభలు నిరసనలు, గందరగోళంగా కొనసాగాయి. డిచ్‌పల్లి మండలంలోని అమృతాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి యోహాన్, దేవనగర్ క్యాంప్‌లో తహసీల్దార్ ప్రభాకర్, బీబీపూర్, బీబీపూర్ తండా గ్రామాల్లో ఎంపీడీవో జి.శ్రీనివాస్‌గౌడ్, లింగసముద్రంలో ఏవో సుధా మాధురి, కమలాపూర్‌లో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. పలుచోట్ల గ్రామస్తులు జాబితాలో తమ పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు.



వార్డు సభలో పాల్గొన్న దరఖాస్తుదారులు



గొల్లపల్లిలో మాట్లాడుతున్న అధికారులు



ధర్పల్లి: సీతాయిపేట్ సభలో పాల్గొన్న గ్రామస్తులు



ముదక్‌పల్లిలో మాట్లాడుతున్న ముప్ప గంగారెడ్డి



సిరికొండ మండలం జంగిలోడి తండాలో..

రోడ్డుపై గుంతల పూడ్చివేత



మోపాల్: మండలంలోని మంచిప్ప–నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను మోపాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూర్పు రాజేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం పూడ్చేశారు. ఇటీవల గుంతల కారణంగా ఓ మహిళ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అదేవిధంగా గుంతలతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. కావున యూత్ ఆధ్వర్యంలో సుమారు 3 కిలోమీటర్ల మేర రోడ్డుపై ఏర్పడిన గుంతలను మొరంతో పూడ్చివేశారు. యువతను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు అసిలి శ్రీను, భాస్కర్, దినేశ్, వేముల ప్రవీణ్, రాజు, మహిపాల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్యోగుల దీక్షలు



సుభాష్‌నగర్: విద్యుత్ సంస్థల్లో 20 ఏళ్లుగా పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని పవర్‌హౌస్ వద్ద ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి. దీక్షకు ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, అధ్యక్షురాలు అనిత మద్దతు తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న ఆర్టిజన్స్‌ను వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాధవి, బట్టు గంగాధర్, రవి కిరణ్, మురళి, థామస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి విశేష కృషి

మేయర్ దండు నీతూకిరణ్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

నిజామాబాద్ సిటీ: ఐదేళ్ల పాలనలో నగర అభివృద్ధికి విశేష కృషి చేశామని, రూ. కోట్ల నిధులతో నగరాన్ని సుందరీకరించామని నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లో మేయర్ చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ ఐదేళ్ల పదవీకాలంలో జరిగిన పనులను వివరించారు. 330 మంది కార్మికులను, 60 మంది డ్రైవర్లను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించినట్లు తెలిపారు.
యూజీడీ పనులు చేపట్టామన్నారు. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, చెత్త సేకరణ వాహనాల కొనుగోలు వంటి పలు పనులు చేపట్టినట్లు వివరించారు. అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్ ఉమాదేవి పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

మోపాల్: నగరంలోని పాత కలెక్టర్ మైదానంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే సన్నాహక సదస్సును మాదిగలు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కంజర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఫిబ్రవరి 7న లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మాదిగల కళా సాంస్కృతిక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దోళ్ల యమున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భగవద్గీత అందజేత



నిజామాబాద్ రూరల్: నగరంలోని బస్వాగార్డెన్‌లో వారం రోజులుగా శివమహాపురాణ ప్రవచనం బోధిస్తున్న బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్‌శర్మకు మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జ్ఞానేందర్‌గుప్తా దంపతులు భగవద్గీతను అందజేశారు. శుక్రవారం అమ్మవెంచర్‌లోని వారాహి దేవాలయం నిర్మించే ప్రదేశంలో భగవద్గీతను అందజేసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఎల్‌వోసీ అందజేత



సిరికొండ: ముషీర్‌నగర్ గ్రామానికి చెందిన లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి రూ. లక్ష ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు సంతోష్‌నాయక్, గోపాల్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ జెడ్పీహెచ్ఎస్‌కు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్ఈ విద్యాసాగర్ 25 జతల క్రీడా దుస్తులను శుక్రవారం వితరణ చేశారు. దాత తరఫున మాజీ సర్పంచ్ గంగాదాసు హెచ్ఎంకు దుస్తులను అందజేశారు.

ఏప్రిల్ 13న పద్మశాలి హాస్టల్ ఎన్నికలు

నిజామాబాద్ నాగారం: నగరంలోని వర్నిరోడ్డులో ఉన్న పద్మశాలి హాస్టల్ ఎన్నికలు ఏప్రిల్ 13న నిర్వహించనున్నట్లు పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ అధ్యక్షుడు రచ్చ మురళి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిటీ అధ్యక్షుడిగా దాసరి నర్సింలు, కో–కన్వీనర్‌గా దీకొండ యాదగిరి నిర్వహించాలని తీర్మానం చేశారన్నారు. ఇటీవల విద్యార్థి వసతి గృహ సంస్థ కమిటీ, కార్యవర్గ సభ్యులు, జిల్లా, నగర పద్మశాలి కుల పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించి ఎన్నికలు నిర్వహించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తోండ క్యాంపు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జాతీయ జాంబోరికి ఎంపిక



సిరికొండ: తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలో నిర్వహించే స్కౌట్స్ గైడ్స్ జాతీయ స్థాయి జాంబోరికి సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కౌట్స్ శ్రీనాథ్, యశ్వంత్, శ్రీకాంత్, అద్వైత్, గైడ్స్ భవ్యశ్రీ, కృతిక, శ్రీజ, నవ్యశ్రీలు ఎంపిక కాగా హైదరాబాద్ జీడిమెట్లలోని శిక్షణ కేంద్రంలో జాంబోరి సంసిద్ధ శిబిరంలో పాల్గొని వివిధ అంశాలలో ప్రతిభ ప్రదర్శించనున్నారు. వీరిని పాఠశాలలో శుక్రవారం స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి సాల్మన్, ప్రిన్సిపాల్ నర్సయ్య అభినందించారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ



సిరికొండ: జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా చాంపియన్లుగా నిలిచారు. అబాకస్‌లో ప్రణీక్ష, కార్తీక, అనన్య, అవంతిక, సాధ్వి, వేదిక్ మ్యాథ్స్‌లో భవ్యశ్రీ, శ్రీకాంత్, అద్వైత్ చాంపియన్ షిప్ సాధించినట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యం, ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, నరేందర్, ఎన్ఎస్ఎస్ అధికారులు జి సుధాకర్‌రావు, దస్తప్ప, వెంకటరమణ, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారంలో మాల మహానాడు గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మర్తి శ్యామ్, ఉపాధ్యక్షుడిగా బొమ్మర్తి సాయిలు, ప్రధాన కార్యదర్శిగా లక్క జనార్దన్, ఉపకార్యదర్శిగా బొమ్మరి విజయ్, కోశాధికారిగా లక్క లింగం, సలహాదారులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోపాల్: తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయూ) నూతన క్యాలెండర్‌ను మండలంలోని సిర్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, పీఎస్ హెచ్ఎం నాగమణి, ఉపాధ్యాయులు భాష, నరేశ్‌రావు, శ్రీనివాస్, మోహన్, వసంత, శ్యామల, వందన, అనురాధ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



బోనాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మోపాల్: మండలంలోని కంజర్‌లో మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలను ఊరేగించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు గుడి ప్రవీణ్‌రెడ్డి, అంగల్ సాయారెడ్డి, కేశ్‌పల్లి గంగారెడ్డి, జగత్‌రెడ్డి, అరికెల చిన్నారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్పొరేటర్లకు ఆత్మీయ వీడ్కోలు

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్‌లోని కార్పొరేటర్ల పదవీకాలం ముగియనుంది. ఈనెల 26తో వారి ఐదేళ్ల కాలం పూర్తవుతుంది. 27జనవరి2020న కార్పొరేటర్లు తమ పదవీ ప్రమాణం చేశారు. వీరికి ఆత్మీయ వీడ్కోలు సభను వినాయక్‌నగర్‌లో ఉన్న విజయలక్ష్మి గార్డెన్‌లో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎస్ దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమానికి మేయర్ నీతూకిరణ్‌తోపాటు 60 మంది కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొననున్నారు. సభ ఏర్పాట్లను మున్సిపల్ మేనేజర్ జనార్దన్ పర్యవేక్షిస్తున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	95,700
22 క్యారెట్స్	76,035		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	60	100
మెంతికూర	20	40	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.30, 4.30, 7.20, 10.00
స్క్రీన్-2	ఐ డెంటిటీ(తెలుగు)-01.30 డాకు మహారాజు(తెలుగు)-4.30,10.20 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
స్క్రీన్-3	స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00,4.00, 7.00, 10.00
స్క్రీన్-2	స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10 డాకు మహారాజు (తెలుగు)- 4.20
స్క్రీన్-3	తొలిమనసు(తెలుగు)-11.05 గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00 గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40 హత్య(తెలుగు)-10.30
స్క్రీన్ -4	డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐ డెంటిటీ(తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకు మహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	స్కైయ్ ఫోర్స్(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)